హైదరాబాద్
10-8-2023
సంపుటి:08
సంచిక: 340
పేజీలు: 4
వెల: రూ.5/-

# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

## పెద్ద చదువుల కల సాకారం



# రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు

- కాంగ్రెస్ సవాళ్లను ఎదుర్కొనేలా బిఆర్ఎస్ ప్లాన్
- రేవంత్ విసురుతున్న సవాళ్లపైనే ప్రధాన దృష్టి
- కిషన్ రెడ్డి పగ్గాలు చేపట్టినా ప్రభావం నిల్




హైదరాబాద్, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అనేకులు సిద్ధపడటంతో.. బిజెపిలో కల్లోలం మొదలైందనే చర్చ సాగుతోంది. ఇప్పటకే బిజెపిలో చేరిన వారంతా అటు బిఆర్ఎస్‌లోనో ఇటు కాంగ్రెస్‌లోనే చేరిపోతున్నారు. విజయశాంతి కూడా మళ్లీ కాంగ్రెస్ గూటిలో చేరుతారన్న ప్రచారం సాగుతోంది. మెదక్‌లో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి బిజెపి నుంచి ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. బిజెపి పగ్గాలు కిషన్‌రెడ్డికి అప్పగించాక పెద్దగా స్పందన కానరావడం లేదు. చేరికల సంగతి ఎలా ఉన్నా ఉన్నవారిని కాపాడుకోవడం బిజెపికి సాధ్యంకాక పోవచ్చన్న ప్రచారం ఉంది. ఎవరు ఉంటారో ఎవరు పోతారో చెప్పలేని పరిస్థితి. ఇదే సందర్భంలో రాహుల్ ఆదేశాలతో

మిగతా 2లో

# చంద్రబాబుపై హత్యాయత్నం కేసు

## మొదటి ముద్దాయిగా విపక్ష నేత

- మొత్తం 20 మందిపై 11 సెక్షన్ల కింద నమోదు
- రెచ్చగొట్టిందెవరు.. రాళ్ల దాడి చేసిందెవరు?
- అసలు వాస్తవాలకు మసిపూసిన వైసీపీ
- 'బాధితుడి' పేరుతో ఫిర్యాదు.. కేసు నమోదు
- బాబుకు వినతిపత్రం ఇచ్చేందుకే వచ్చారట!
- చంద్రబాబు రాకముందే వైసీపీ వీరంగం



(రాయచోటి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు పిచ్చవాండ్లపల్లె ప్రాజెక్టుపై వినతిపత్రం ఇచ్చేందుకు మాత్రమే వైసీపీ కార్యకర్తలు అక్కడున్నారట! నల్ల కండువాలతో ఉన్న వాళ్లను చూడగానే, వారు వైసీపీ కార్యకర్తలుగా గుర్తించిన చంద్రబాబు... 'తమాషాగా ఉందా! తరమండిరా ఆ నా కొ....లను! ఏసేయండిరా వాళ్లను' అని టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టారట! ఇదీ.. అన్నమయ్య జిల్లా అంగళ్లుకు చెందిన వైసీపీ నేత ఉమాపతి రెడ్డి పోలీసులకు చేసిన ఫిర్యాదు సారాంశం! 'అందడమే ఆలస్యం' అన్నట్లుగా చంద్రబాబును మొదటి నిందితుడిగా చేర్చుతూ... హత్యాయత్నం (307 ఐపీసీ) సహా 11 సెక్షన్లతో పోలీసులు కేసు నమోదు చేశారు! ముదివేడు పోలీసు స్టేషన్‌లో చంద్రబాబుతోపాటు మాజీ మంత్రి దేవినేని ఉమా, నల్లారి కిశోర్ రెడ్డి సహా 20 మందిపై ఈ కేసు నమోదైంది. అసలు ఆ రోజున అక్కడ హత్యాయత్నం జరగడమే నిజమైతే... ఎవరి మీద జరిగింది? ఎవరు చేశారు? రాళ్లు విసిరిందెవరు? రెచ్చగొట్టిందెవరు? ఎన్ఎస్‌జీ కమెండోలు అడ్డుకోకుంటే.. చంద్రబాబుకు

మిగతా 2లో

# కాంగ్రెస్‌లో వైఎస్ఆర్టీపీ విలీనం!

- వారం పది రోజుల్లో అంతా కొలిక్కి!
- షర్మిల పోటీ ఎక్కడి నుంచి అన్నదే సమస్య
- పాలేరు నుంచా? సికింద్రాబాద్ నుంచా?
- ఆ విషయం తేలాక కాంగ్రెస్‌లో చేరిక!



హైదరాబాద్: కాంగ్రెసలో వైఎస్సార్‌టీపీ విలీనం వ్యవహారం క్రమంగా కొలిక్కి వస్తోంది. రెండు పార్టీల మధ్య ఈ మేరకు స్థూలమైన అవగాహన కుదిరింది. ఆ పార్టీ అధినేత్రి షర్మిలకు కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి ఇవ్వాలి? ఎక్కడ నుంచి ఆమెను పోటీకి దింపాలన్నదానిపై ఏకాభిప్రాయం రాగానే విలీన ప్రక్రియ మొదలు కానున్నట్లు తెలుస్తోంది. మరో వారం పది రోజుల్లో అంతా కొలిక్కి రానుందని, అనంతరం ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెసలో చేరడం లాంఛనమేనని వైఎస్సార్‌టీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో వైఎస సంక్షేమ

మిగతా 2లో



## అక్కడ ఎందుకలా చనిపోతున్నారు?

- ఆర్జీయూకేటీలో జూన్‌లోనే ఇద్దరు విద్యార్థి నుల ఆత్మహత్య
- తాజాగా మరో విద్యార్థి బలవన్మరణం
- పోతున్న ప్రాణాలు.. తేలని కారణాలు

నిర్మల్: విద్యార్థుల వరుస ఆత్మహత్య ఘటనలు నిర్మల్ జిల్లా బాసర ఆర్జీయూకేటీలో కలకలం రేపుతున్నాయి. ఇందులో చాలా మరణాలు మిస్టరీగానే మిగిలిపోతున్నాయి. జూన్‌లోనే ఇద్దరు విద్యార్థి నులు తనువు చాలించగా, ఇటీవలే వర్సిటీలోకి అడుగుపెట్టిన కొత్త విద్యార్థి బలవన్మరణానికి

మిగతా 2లో

## అవిశ్వాసంపై రెండోరోజూ

# వాడీవేడి చర్చ


## మణిపూర్‌ను దేశంలో భాగంగా చూడడం లేదు

- భారతమాతను హత్యచేశారన్న రాహుల్
- రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపిల ఆగ్రహం
- రాహుల్ తీరును తూర్పారా బట్టిన మంత్రి స్మృతి
- ఆశాన్యరాష్ట్రాలను అవమానిస్తున్నారన్న కిరణ్ రిజు
- ప్రసంగం ముగించి సభను వీడిని రాహుల్



న్యూఢిల్లీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై రెండోరోజు బుధవారం చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. మణిపూర్‌లో మహిళలను హత్య చేయడమంటే భారతమాతను హత్య చేయడమేనని, మణిపూర్‌ను రెండు వర్గాలుగా విభజించారని ఆయన చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్‌ను దేశంలో భాగంగా గుర్తించడం లేదని, మోడీ అక్కడ పర్యటించలేదని, ఆయనో రావణాసురుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే రాహుల్ చేయాల్సిన విమర్శలు చేసి, సభనుంచి నిష్క్రమించారు. ఈ క్రమంలో రాహుల్ తీరుపైనా, ఇండియా కూటమిపైనా స్మృతి ఇరానీ ఘాటు వ్ఆయఖ్యలు చేశారు. అంతకుముందు అవిశ్వాస తీర్మానంపై రాహుల్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, స్పీకర్ సార్, లోక్‌సభలో నన్ను పునర్నియమించి నందుకు ధన్యవాదాలు. గతంలో నేను మాట్లాడినపుడు, నేను అదానీ మీద, మీ సీనియర్ నేతల మీద ఎక్కువ దృష్టి పెట్టాను. అందువల్ల నేను బహుశా మిమ్మల్ని బాధించి ఉంటాను. ఈరోజు నేను అదానీ గురించి మాట్లాడనని చెప్పారు. సుప్రసిద్ధ పర్షియన్ కవి రుమిని ప్రస్తావిస్తూ, తాను బీజేపీ మీద అన్ని వైపుల నుంచి దాడి చేయబోవడం లేదన్నారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రస్తావిస్తూ మణిపూర్ అంశంపై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రాన్ని దేశంలో భాగంగా మోదీ

మిగతా 2లో



## మరో వివాదంలో
# కాంగ్రెస్ ఎంపి రాహుల్

- పోతూపోతూ ఫ్లైంగ్ కిస్ ఇచ్చారంటూ ఫిర్యాదు

న్యూఢిల్లీ,అగస్టు9(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరో వివాదంలో ఇరుక్కున్నారు. లోక్‌సభలో ఆయన ఫ్లయింగ్ కిస్‌ఇచ్చారు. అయితే ఆ కిస్ ఎవరికి ఇచ్చారన్నది స్పష్టంగా తెలియదు. కానీ అవిశ్వాస తీర్మానంపై ప్రసంగం ముగించే సమయంలో ఆయన ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. ఇక రాహుల్ తర్వాత అవిశ్వాస తీర్మానంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాట్లాడారు. రాహుల్ గాంధీ ప్రవర్తన సరిగా లేదని ఆమె ఆరోపించారు. బీజేపీ మహిళా ఎంపీలపై రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చినట్లు ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. బహుశా మంత్రి స్మృతి ఇరానీని టార్గెట్ చేస్తూ రాహుల్ ఆ కిస్సింగ్ సంకేతాలు ఇచ్చి ఉంటాడేమో అని భావిస్తున్నారు. అయితే రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్ తన ప్రసంగాన్ని ముగించే ముందు మహిళా ఎంపీలకు ఫ్లైయింగ్ కిస్ ఇచ్చారని ఆరోపించారు. ఈ వైఖరిని

# సాంపాదకీయం

## సెక్యులర్ మేధావి–సంఘ సేవకుడు



ఒకరు జహీరుద్దీన్ అలీ ఖాన్. సుప్రసిద్ధ ఉర్దూ దినపత్రిక 'సియాసత్' మేనేజింగ్ ఎడిటర్. మరొకరు గద్దర్. విప్లవ కవి. విప్లవగాన చైతన్య ఝరి. విప్లవోద్యమ కార్యకర్త. ఇరువురూ తమ వ్యక్తిగత జీవితాల్లో మంచి స్నేహితులు. సమాజ జీవితంలో కలసికట్టుగా వ్యవహరించిన వారు. విధి చాలా క్రూరమైనది కదా. కేవలం 24 గంటల వ్యవధిలో ఇరువురూ మనకు శాశ్వత వీడ్కోలు చెప్పారు–గద్దర్ ఆగస్టు 6న, జహీర్ ఆగస్టు 7న. జహీర్ (స్నేహితులకు జహీరుద్దీన్ ఖాన్ అలా సుపరిచితుడు) మృదుభాషి. నిరాడంబరుడు. వినయశీలి. జర్నలిజంతో పాటు ఇంకా అనేకానేక సమాజ హిత కార్యకలాపాలలో నిమగ్నుడైన వ్యక్తి. జీవితంలో ఎదుగుదలకు, గౌరవప్రదమైన జీవితాన్ని నిర్మించుకునేందుకు అవకాశాలు, సదుపాయాలు తక్కువగా ఉన్న అభాగ్య కుటుంబాల యువతకు, ముఖ్యంగా హైదరాబాద్ పాత బస్తీకి చెందిన ముస్లిం బాలికలకు పలు విధాల చేయూత నిచ్చిన ఉదాత్తుడు. నైపుణ్యాల శిక్షణ, కంప్యూటర్ ప్రావీణ్యాలలో ప్రవేశం కల్పించడం, ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయమందించడం మొదలైన సహాయాలతో జహీర్ వారికి తోడ్పడేవారు.

63 ఏళ్ల జహీర్, పౌర సమాజానికి సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి తన అండదండలను సమకూర్చేవారు. గంగా%--% యమున తెహ్‌జీబ్‌గా సుప్రసిద్ధమైన హైదరాబాదీ తెహ్‌జీబ్ (మత సామరస్యం) సంరక్షించేందుకు నిబద్ధమైన విశాల హృదయుడు. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కోసం పోరాడిన వ్యక్తి. మైనారిటీలు, అణగారిన వర్గాలు, పత్రికా స్వాతంత్ర్యంపై దాడులకు వ్యతిరేకంగా వివిధ వేదికల నుంచి గళమెత్తిన బుద్ధిజీవి. స్వయంగా ఆ దురాగతాలను నిరసిస్తూ వివిధ చైతన్యశీల కార్యక్రమాలు నిర్వహించిన సమాజ హితుడు. ఆయన ఆసక్తి చూపిన మరో అంశం హైదరాబాద్ రాష్ట్ర చరిత్ర. మూక దాడులు, బహిరంగ వధలకు వ్యతిరేకంగా ఉద్యమించిన బాధ్యతాయుత పౌరుడు. దేశ వ్యాప్తంగా మితవాద కార్యకర్తల దాడులకు గురవుతున్నవారికి ఆర్థికంగా, సామాజికంగా తోడ్పాటు నందించిన మంచి మనిషి. హైదరాబాద్ నిజాం కళాశాల నుంచి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రుడైన జహీర్ 1980వ దశకంలో 'సియాసత్'లో చేరాడు. తన సుదీర్ఘమైన పాత్రికేయ వృత్తి జీవితంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి విదేశీ పర్యటనలలో వారి తరపు పత్రికా ప్రతినిధుల బృందం సభ్యుడుగా ఆయన చాలా దేశాలను సందర్శించారు. దక్షిణాసియా దేశాలలో మీడియా సంస్థలు, పాత్రికేయుల మధ్య సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటైన 'దక్షిణాసియా పాత్రికేయుల సమాఖ్య' కార్యకలాపాలలో జహీర్ చురుగ్గా పాల్గొనేవారు. వివిధ కార్యక్రమాల నిర్వహణ ద్వారా భారత్, పాకిస్థాన్ ప్రజల మధ్య స్నేహ వారధులు నిర్మించడానికి ఆయన ఎనలేని కృషి చేశారు.

# అవిశ్వాసంపై రెండోరోజూ వాడీవేడి చర్చ

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ చూడడం లేదని విమర్శలు చేశారు. తాను మణిపూర్‌కి వెళ్లి అక్కడి బాధితులను పరామర్శించానని, ప్రధాని మోదీ మాత్రం ఇప్పటి వరకూ ఆ పని చేయలేదని విమర్శించారు. 'ప్రధాని మోదీకి మణిపూర్ మన దేశంలోని భాగం కాదు. ఆ రాష్ట్రాన్ని మోదీ సర్కార్ ముక్కలు చేసింది' అంటూ విరుచుకుపడ్డారు. మణిపూర్‌లో భారత్‌ని హత్య చేశారంటూ తీవ్రంగా విమర్శించారు. మణిపూర్‌లో పర్యటించినప్పుడు చాలా మంది బాధితులను ఓదార్చినట్టు వెల్లడించారు. కళ్లముందే భర్తను కాల్చి చంపినట్టు ఓ బాధితురాలు తనతో చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వివరించారు. విమర్శల్లో భాగంగా ప్రధాని మోదీని రావణాసురుడితో పోల్చారు. రావణాసురుడి ఇద్దరి మాటలనే వినేవాడని, మోడీ కూడా అదానీ, అమిత్‌షా మాటలు తప్ప ఇంకెవరి మాటల్నీ వినిపించుకోరని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి మణిపూర్ మన దేశంలో భాగంగానే కనిపించడం లేదు. ఆ రాష్ట్రంలో ఇండియాని బీజేపీ హత్య చేసింది. మణిపూర్ రెండు ముక్కలుగా చీలిపోయిందనేది వాస్తవం. అసలు ఇప్పుడా రాష్ట్రం ఉనికే కనిపించడం లేదు. బీజేపీ ఎంపీలు మమ్మల్ని రాజస్థాన్‌కి వెళ్లమని సలహా ఇచ్చారు. నేను వెళ్తున్నాను. ప్రధాని మోదీ రావణాసురుడిగా మారిపోయారు. మొత్తం దేశాన్ని తగలబెడుతున్నారు. ముందు మణిపూర్‌తో మొదలు పెట్టారు. ఇప్పుడు హరియాణాలో ఇదే జరుగుతోంది. దేశం మొత్తాన్ని ఇలా తగలబెట్టాలనుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తనకు చాలా మంది గొప్ప శక్తిని, బలాన్ని అందించారన్నారు. ఈ యాత్రలో తనకు ఓ బాలిక ఓ లేఖ ఇచ్చిందని, అందులో, రాహుల్, నేను మీతో కలిసి నడుస్తున్నానని ఉందని తెలిపారు. ఆమె మాత్రమే కాకుండా అనేక మంది తనకు బలాన్ని ఇచ్చారని చెప్పారు. తనకు బలాన్నిచ్చినవారిలో రైతులు ఉన్నారన్నారు. అదానీ వ్యవహారం పై మాట్లాడనంటూ బీజేపీపై సెటైర్లు వేశారు. ఇదే క్రమంలోనే అవిశ్వాస తీర్మానంపై మాట్లాడిన రాహుల్ గాంధీ...ముందుగా భారత్ జోడో యాత్ర గురించి మాట్లాడారు. తన యాత్ర ఇంకా ముగిసిపోలేదని, రెండోసారి యాత్ర నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. నేను చివరిసారి మాట్లాడినప్పుడు మిమ్మల్ని బాగా ఇబ్బంది పెట్టి ఉంటాను. ఎందుకంటే నేను అప్పుడు అదానీ వ్యవహారంపై మాట్లాడాను. బహుశా మీ సీనియర్ లీడర్ బాధ పడ్డారేమో అంటూ పరోక్షంగా మోడీపై విమర్శలు గుప్పించారు. బహుశా ఆ బాధ మీపైన కూడా ప్రభావం చూపించి ఉండొచ్చు. అందుకు నేను మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను. కానీ నేను మాట్లాడింది నిజం. కానీ ఈ సారి బీజేపీ మిత్రులు ఏం భయపడాల్సిన పనిలేదు. నేను ఇప్పుడు అదానీ గురించి మాట్లాడడం లేదని అన్నారు. రాహుల్ ప్రసంగిస్తుండగా బీజేపీ ఎంపీలు గట్టిగా నినాదాలు చేశారు. ఆ సమయంలో రాహుల్ రూమీ కొటేషన్‌ని ప్రస్తావించారు. 'మనసులో నుంచి వచ్చే మాటలు ఎప్పుడూ... మనసుని తాకుతాయి' అంటూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. భారత్ జోడో యాత్ర గురించి.. రాహుల్ చెబుతూ ఈ యాత్రకు వెళ్లే ముందు తనలో అహంకారం ఉండేదని, అహంకారంతోనే తాను ఈ యాత్రను ప్రారంభించానని చెప్పారు. ఈ యాత్ర తన జీవితాన్ని మార్చేసిందన్నారు. ఈ యాత్రలో నిజమైన భారత దేశాన్ని చూశానని తెలిపారు. యాత్ర కోసం అన్నిటినీ త్యాగం చేయడానికి సిద్ధమయ్యానన్నారు. ప్రజా గళాన్ని విన్నానని చెప్పారు. ఈ యాత్రలో ప్రజలు తనకు ఎంతో సహాయం చేశారని, పేదల బాధలను అర్థం చేసుకున్నానని చెప్పారు. హింసాత్మక ఘర్షణలు జరుగుతున్న మణిపూర్ రాష్ట్రంలో తాను పర్యటించానని చెప్పారు. తాను సహాయక శిబిరాలకు వెళ్లానని, దురాగతాలను ఎదుర్కొన్న మహిళలతో తాను మాట్లాడానని తెలిపారు. కుమారుల మృతదేహాల వద్ద ఉన్న తల్లులతో మాట్లాడానని చెప్పారు. భయానక సంఘటనల గురించి చెప్పేటపుడు ఆ మహిళలు స్పృహ కోల్పోయారని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం ఆ రాష్ట్రంలో పర్యటించలేదని ఆరోపించారు. బీజేపీ ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించారన్నారు. మణిపూర్ మహిళల బాధలు బీజేపీకి అర్థం కావడంలేదన్నారు. భారత దేశ ఆత్మను ప్రభుత్వం హత్య చేసిందని, మణిపూర్‌లో భారత మాతను హత్య చేశారని ఆరోపించారు. బీజేపీ నేతలు ద్రోహులని వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని పరోక్షంగా రావణాసురుడితో పోల్చారు.

### మరో వివాదంలో

# కాంగ్రెస్ ఎంపి రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

ఖండిస్తున్నానని మండిపడ్డారు. దేశ చరిత్రలోనే పార్లమెంట్‌లో ఇలాంటి సంఘటన జరగలేదని అసహనం వ్యక్తం చేశారు. సభను విడిచి వెళ్లే ముందు రాహుల్ ఇలా చేశారని ఆరోపించారు. నేనో విషయాన్ని ఖండిస్తున్నాను. పార్లమెంట్‌లో మాట్లాడేందుకు రాహుల్‌కి అవకాశమిస్తే వెళ్లిపోయే ముందు అభ్యంతరకరంగా ప్రవర్తించారు. ఆడవాళ్లను గౌరవించని వాళ్లే ఇలా దప్రవర్తిస్తారు. మహిళా ఎంపీలు కూర్చున్న వైపు చూస్తూ లయింగ్ కిస్ ఇచ్చారు. పార్లమెంట్‌లో ఓ ఎంపీ ఇలా చేయడం మన దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేదు'

# పెద్ద చదువుల కల సాకారం

అమరావతి: రాష్ట్రంలో నా చెల్లెమ్మలు పెద్ద చదువులు చదవాలనే లక్ష్యం నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా లబ్ధిదారుల్లో 86 శాతం మంది అమ్మాయిలు ఉన్నత చదువులు చదువుతుండటమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అమ్మాయిలు పెద్ద చదువులు చదివేలా ప్రోత్సహించడంతో పాటు బాల్య వివాహాల నివారణే లక్ష్యంగాకళ్యాణ మస్తు, షాదీ తోఫా అమలు ద్వారా వారి పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. అర్హులెవరైనా ఇంకా మిగిలిపోయి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి, వారికి లబ్ధి చేకూర్చే మానవత్వం ప్రదర్శిస్తున్న ప్రభుత్వం ఇదని స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి ఈ ఏడాది ఏప్రిల్%--% జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కింద రూ.141.60 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలందరూ పెద్ద చదువులు చదివి పేదరికం నుంచి బయటకు రావాలన్నదే జగనన్న ప్రభుత్వం కోరిక అని తెలిపారు. అమ్మాయిల పెద్ద చదువుల కోసమే ప్రతీ మండలంలోని హైస్కూలును ప్రత్యేకంగా వారి కోసం జూనియర్ కాలేజీగా మారుస్తున్నామని చెప్పారు. పేదరికం నుంచి బయట పడేందుకు పెద్ద చదువులే బ్రహ్మాస్త్రంగా ఉండాలని మనందరి ప్రభుత్వం ఆరాట పడుతోందన్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం ఎక్కడెక్కడికో వెళ్లకుండా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోనే అక్కడే వెరిఫికేషన్ పూర్తి చేసి సర్టిఫికెట్ అందిస్తూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమాలు చదువులను మరింత ప్రోత్సహిస్తూ.. ఆడ పిల్లలు గొప్పగా చదివేలా ప్రోత్సహిస్తున్నాయి. ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే మంచి కార్యక్రమాలు కూడా. ఈ రోజు పేద తల్లిదండ్రులందరూ తమ పిల్లలను గొప్పగా చదివించి, వారి పెళ్లి కూడా గౌరవ ప్రదంగా, అప్పుల పాలవ్వకుండా బాగా చేయాలని కోరుకుంటారు. ? అలా పేదరికంలో ఉన్న నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, నా దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడ పిల్లల కోసమే ఈ పథకం.

# రాష్ట్రంలో మారుతున్న సమీకరణాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌లో అసంతృప్త నేతలు తమ వైఖరిని మార్చుకున్నారు. జయసుధ లాంటి వారు బిజెపిలో చేరినా పెద్దగా లాభం కనపడం లేదు. ఇకపోతే తమ ప్రత్యర్థి కాంగగ్రెస్ అన్న సంకేతాన్ని ఇప్పటికే బిఆర్ఎస్ ఇచ్చింది. ఇటీవలి అసెంబ్లీలో వ్యవహార మంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తూ సాగింది. కాంగ్రెస్‌ను విమర్శించడానికే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్న వాదనా ఉంది. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో కొంతమంది కోవర్టులు తయారయ్యారన్న ఆందోళనా ఉంది. కొందరు బిఆర్ఎస్ ఏజెంట్లుగా రేవంత్‌కు వ్యతిరేకంగా గూడుపుఠాణి చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కర్నాటక ఫలితాలు వచ్చేవరకు అంతా బీజేపీ వైపు చూసారు. రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజల ముందుంచుతున్నారు. రేవంత్ నాయకత్వంపై ముందునుంచీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. దీంతో వెంకట్‌రెడ్డి వికెట్ కూడా బిజెపి ఖాతాలో పడుతుందని అంతా అనుకున్నారు. కానీ కాంగ్రెస్‌కు సానుకూల వాతావరణం రావడంతో ఆయన కొంత వెనక్కి తగ్గారని అంటున్నారు. భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకత్వం పన్నిన వ్యూహంలో భాగంగా మునుగోడు అసెంబ్లీ నియోజకవ ర్గానికి ఉప ఎన్నిక రావడం.. అందులో రాజగోపాల్ రెడ్డి ఓడిపోవడం ద్వారా వెంకట్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. సాధారణ ఎన్నికలకు మరో పది నెలల సమయం ఉంది. ఇప్పటికే పరిణామాలు మారుతున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో మార్పులు వస్తాయి. బిజెపి కూడా ఇదే కోరుకుంటోంది. బిజెపి వ్యూహంలో భాగంగా ముందుగా కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి తద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలిచేలా లోపాయకారి ఒప్పందం చేసుకుందన్న ప్రచారం సాగుతోంది. భారత రాష్ట్ర సమితిని దెబ్బ తీయాలన్న వ్యూహం నుంచి ఇప్పుడు కాంగ్రెస్ ను దెబ్బతీయాలన్న వైఖరితో బిజెపి ముందుకు సాగుతోంది. ఇదే బీజేపీ పెద్దల అసలు వ్యూహంగా కనిపిస్తోంది. నరేంద్ర మోదీ, అమిత్ షాల వ్యూహం కూడా ఇదే. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్‌లో పరిణామాలు ఏ రకంగా మారతాయో అనే చర్చ రాజకీయవర్గాల్లో జోరందుకుంది. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఆయన మరింతగా రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో ప్రచారం సాగుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీసుకుంటున్న పలు నిర్ణయాల పట్ల అసహనంగా ఉన్నారని చర్చ మొదలైంది. ఈ వ్యాఖ్యలను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఖండిస్తున్నా.. తాను పార్టీని వీడితే.. అందరికీ చెప్పే వెళతానని అంటున్నారు. అయితే వారు ఏ మేరకు కాంగ్రెస్‌కు డ్యామేజ్ చేస్తారన్నదే ముఖ్యం. ఇకపోతే తెలంగాణలో కాంగ్రెస్ నుంచి ఎదురవుతున్న గట్టి సవాళ్లను తక్కువగా చేయదానికిలేదు. బిఆర్ఎస్‌కు ఉనికి లేకుండా చేయడం ద్వారా కెసిఆర్ పాలనకు తెరదించాలన్న కక్షతో కాంగ్రెస్ పావులు కదుపుతోంది.

# కాంగ్రెస్‌లో వైఎస్ఆర్టీపీ విలీనం!

(మొదటి పేజీ తరువాయి)

పాలన తీసుకురావడమే లక్ష్యంగా పార్టీని షర్మిల స్థాపించిన సంగతి తెలిసిందే. వెన్వెంటనే సుదీర్ఘ పాదయాత్రను చేవెళ్లలో ప్రారంభించిన షర్మిల రాష్ట్రవ్యాప్తంగా 3800 కిలోమీటర్ల మేరకు నడిచారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆంక్షలనూ ఎదుర్కొన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలోనూ హస్తం పార్టీ పుంజుకోవడంతో అధికార బీఆర్ఎస్, కాంగ్రెసల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. ఓటర్ల సమీకరణా ఆ రెండు పార్టీల మధ్యే జరుగుతోంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైఎసఆర్టీపీలోకి వస్తారని భావించినా ఆయన కాంగ్రెసలో చేరారు. ఈ నేపథ్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ వైఖరి తీసుకోవాలన్న డైలమాలో షర్మిల పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎసఆర్టీపీని విస్తరింపజేయటంలో ఎదురయ్యే కష్టనష్టాల దృష్ట్యా కాంగ్రెసలో చేరాలని ఒక అభిప్రాయానికి వచ్చారు. తమ పార్టీలో చేరాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం నుంచీ షర్మిలకు ప్రతిపాదన రావడంతో ఆమె సానుకూలంగా స్పందించారు. ఏపీలో పార్టీ పునరుజ్జీవం, తెలంగాణ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోకూడదన్న సంకల్పం దృష్ట్యానే కాంగ్రెస్ అధిష్ఠానం ఆమెను పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణలో షర్మిల ప్రాతినిధ్యాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ సహా పలువురు నేతలు వ్యతిరేకించారు.

# అక్కడ ఎందుకలా చనిపోతున్నారు?

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడడం కలచివేస్తోంది. విద్యార్థుల ఆత్మహత్యలపై కమిటీలు వేసినా అసలు కారణాలు మాత్రం బయటకు రావడం లేదు. ఘటనలు జరిగినప్పుడు ఒకటి రెండు రోజులు హడావుడి చర్యలు తీసుకుంటూ ఆ తర్వాత చేతులు దులిపేస్తున్నారు. బాసర

ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి ఒకప్పుడు 20 వేల నుంచి 30 వేల మధ్య దరఖాస్తులు వచ్చేవి. వరుస ఘటనలతో ఇప్పుడు 10 వేల నుంచి 12 వేల మధ్యకు దరఖాస్తులు పడిపోవడం గమనార్హం. ఎంత ఒత్తిడి, ఎంత బాధ, భవిష్యత్తుపై ఎంత భయం కలిగి ఉంటే.. ఓ 17ఏళ్ల విద్యార్థి ని బాత్రూమ్‌లో.. అదీ ఎగ్జాస్ట్ ఫ్యాన్‌కు తన చున్నీతోనే ఉరేసుకుంటుంది..? జూన్ 13న సంగారెడ్డికి చెందిన వడ్ల దీపిక(17) ఇలానే ప్రాణాలు తీసుకుంది. ఆమె చనిపోయిన రోజే నలుగురు సభ్యుల నిజనిర్ధారణ కమిటీ వేసినా.. ఇప్పటికీ కారణాలు బయటపెట్ట లేదు. ఇక దీపిక మృతిచెంది రెండురోజులు కూడా గడవకముందే తనతోపాటే పీయూసీ%--%1 చదువుతున్న గజ్వేల్‌కు చెందిన బుర్ర లిఖిత జూన్ 15న అర్ధరాత్రి తర్వాత గంగా బ్లాక్ నాలుగో అంతస్తుపై నుంచి పడి చనిపోయింది. లిఖిత మరణంలోనూ ఏదో మిస్టరీ ఉందన్న వాదనలు ఇప్పటికీ ఉన్నాయి. తాజాగా ఈ నెల 8న సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్ మండలం నాగాపూర్‌కు చెందిన జాదవ్ బబ్లూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

### కౌన్సెలింగ్ చేస్తున్నారా..

విద్యార్థుల మృతిపై ప్రతిపక్ష పా ర్టీలు, విద్యార్థి సంఘాలు అనేక అనుమానాలు లేవనెత్తుతున్నాయి. ఇటీవల బాసర సరస్వతీమాత ఆలయంలో హుండీ లెక్కించగా, అందులో తల్లిదండ్రులు రాసిన లేఖ బయటపడింది. విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏకంగా ముగ్గురు కౌన్సిలర్‌లతో కూడిన డిపార్ట్‌మెంట్ ఉంది. అసలు ఆ విభాగం ఏం చేస్తోంది.. నూతన విద్యార్థులకు తరచూ కౌన్సెలింగ్ ఇవ్వడం లేదా..? అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఇక బాసర ఆర్జీయూకేటీలో సమస్యలు, మరణాలపైనా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదంటూ ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. అసలు.. బాసర ఆర్జీయూకేటీలో ఏం జరుగుతోంది? విద్యార్థులు ఎందుకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో ఎవరికీ అంతుపట్టకుండా ఉంది. జూన్‌లో ఇద్దరు విద్యార్థినులు చనిపోయినప్పుడు నలుగురు సభ్యులతో వేసిన కమిటీ ఏం నివేదిక ఇచ్చిందో బయటకు రాలేదు.

# చంద్రబాబుపై హత్యాయత్నం కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఏమయ్యేది? దానికి ప్రతిస్పందనగా ఎదురు దాడి చేసిందెవరు? పోలీసులు ఎలాంటి పాత్ర పోషించారు? అసలు ఆ రోజు జరిగిందేమిటో చూస్తే... కేసులోని డొల్లతనం ఇట్టే బయటపడుతుంది. పోలీసుల వైఖరేమిటో తేటతెల్లమవుతుంది. 'ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ భేరి' లో భాగంగా చంద్రబాబు ఈనెల 3న శ్రీసత్యసాయి జిల్లాలో పర్యటించారు. 4వ తేదీ మధ్యాహ్నం ములకలచెరువు, నాయనిచెరువు వద్ద ప్రజలతో, రైతులతో మాట్లాడారు. 1.55 సమయంలో ములకలచెరువు సమీపంలోని ఓ కల్యాణ మండపం సమీపంలో రోడ్డు పైనే భోజనానికి ఆగారు. అరగంట తర్వాత బయలుదేరి సీతువారిపల్లె వద్ద హంద్రీ–నీవా కాలువలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఆయన అంగళ్లు మీదుగా చిత్తూరు జిల్లాలోకి ప్రవేశించాల్సి ఉంది

# కొమురంభీం స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాలి: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

**జల్,జంగల్,జమీన్ పై ఆదివాసీలే హక్కుదారులు**

**సిర్పూర్ లో ఆదివాసీ భవన్ నిర్మిస్తాం**

**ఆర్ఎస్పీకి ఘనస్వాగతం పలికిన ఆదివాసీలు**

హైదరాబాద్,సమ సమాజం: ఆదివాసీల హక్కులు,మనుగడ కోసం జల్,జంగల్,జమీన్ తమదేనని నినదించిన కొమురం భీమ్ స్ఫూర్తితో తెలంగాణలో బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం సిర్పూర్(టి)లో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదివాసీలతో ఆర్ఎస్పీ అలాయ్ బలాయ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఆదివాసీల బతుకులో మౌలిక మార్పులు రాలేదన్నారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన నాయకులపై అక్రమంగా ఉపా కేసులు నమోదు చేసి, జైలు పాలు చేస్తున్నారన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఆదివాసీలపై కేసులు పెడుతున్నారన్నారు.జల్,జంగల్,జమీన్ నిజమైన వారసులు ఆదివాసీలేనన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.రాబోయే బహుజన రాజ్యంలో లక్షల కోట్ల సంపదను పేదల చేతుల్లో పెట్టడమే బిఎస్పీ లక్ష్యమని హామీ ఇచ్చారు. ఆదివాసీ గూడెంలో రోడ్లు నిర్మిస్తామన్న ఆయన దాని కాంట్రాక్టర్లు కూడా ఆదివాసీ బిడ్డలే అవుతారన్నారు.ఆదివాసులపై ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దౌర్జన్యాల భవిష్యత్తులో కొనసాగితే ఇకపై సహించనని హెచ్చరించారు. భవిష్యత్తులో జరిగే పరిణామాలకు స్థానిక ఎమ్మెల్యే పూర్తి బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ నేతల గూండా రాజకీయాలకు ఎవ్వరూ భయపడరని స్థానిక ఎమ్మెల్యేకు పరోక్షంగా హెచ్చరించారు.బహుజన మహనీయుల స్ఫూర్తితో,ఆత్మ గౌరవంతో పార్టీ జెండాలను గూడెల్లో ఎగరేయాలన్నారు.ఇది కేవలం ఆరంభం మాత్రమే అన్న ఆయన అంతిమం ముందుందని వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్యే కోనప్ప వందల కోట్ల అక్రమస్తులను గుంజుకొని ఆదివాసీల చేతుల్లో పెడతానన్నారు.కేశవపట్నంలో ఆదివాసీలకు ఇచ్చిన పోడు పట్టాలను తిరిగి రద్దు చేస్తామంటే పోరాటం ఆగదు అన్నారు. ఆదివాసీల భూమి మీద చేయి పెడితే తెలంగాణ మొత్తం భస్మం అవుతుందని హెచ్చరించారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు భూమి లేని నిరుపేదలకు పోడు భూమి పంచుతామన్నారు. బడా బాబుల విలాసాల కోసం హైదరాబాద్ లో రూ.100 కోట్లతో కేబుల్ బ్రిడ్జిలు కడుతున్నారు కానీ, ఆదివాసీ గూడెల్లో వాగులపై బ్రిడ్జిలు కట్టడం లేదని విమర్శించారు.భారీ వర్షాలకు వాగులు దాటుతూ ఆదివాసీలు చనిపోయిన ప్రభుత్వ స్పందించడం లేదన్నారు. భారీ వర్షాలకు దిందా వాగు దాటలేక ఇబ్బందులు పడ్డ టీచర్ల కష్టాలను బీఎస్పీ మీడియా దృష్టికి తీసుకెళ్లినందుకు టీచర్లను స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బలవంతంగా సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. లక్షల కోట్ల ప్రజాధనంతో ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ చుట్టూ అద్దాల లాంటి రోడ్లు వేసుకుంటున్నారు కానీ, ఆదివాసీలు ఉండే నదీ పరివాహక ప్రాంతాల్లో వంతెనలు నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించడం లేదన్నారు.ఆదివాసీల హక్కుల కోసం బీఎస్పీ నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. చివరి శ్వాస ఉన్నంతవరకు సిర్పూర్ గడ్డను వదలనని హామీ ఇచ్చారు పార్టీ శ్రేణులకు అభయం ఇచ్చారు. సిర్పూర్ లో ఆదివాసీలు ర్యాలీ నిర్వహించి,గుస్సాడి నృత్యాలతో స్వాగతం పలికారు.




ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆదివాసీ, బహుజన నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దళితబంధు లబ్ధిదారుడు ఇప్పస్వామిబిఆర్ఎస్ పార్టీ విధానాలు నచ్చక,స్థానిక ఎమ్మెల్యే కోనప్ప దుర్భాషలాడడంతో బీఎస్పీలో చేరినట్లు తెలిపారు. అంతకుముందు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆదివాసీలతో కలిసి గుస్సాడి నృత్యం ఆడారు.ఈ సభకు గంట గోపాల్ అధ్యక్షత వహించగా ఆదివాసీ యూత్ అధ్యక్షులు గేడం నాగేష్,గోండు సంఘం డివైజన్ అధ్యక్షుడు సిడెం బాబాజీ,బిఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్,జిల్లా అధ్యక్షులు మొర్లె గణపతి, మైనారిటీ నాయకులు ముఖతీయర్, షేక్ చాంద్, జిల్లా కార్యదర్శి దుర్గం ప్రవీణ్,నవీన్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంప్రసాద్ ,మహిళా నాయకురాలు సిడెం జ్యోతి, శంకర్, అదివసి నయకులు,గేడం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల గొంతుకలు గద్దర్,జహీరుద్దీన్ అలీ ఖాన్ మరణం సమాజానికి తీరనిలోటు.

**కాంపల్లి శ్రీనివాస్ సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి**

**కొవ్వొత్తులతో ఘన నివాళులు.**

హైదరాబాద్, సమ సమాజం:పీడిత ప్రజల గొంతుకలు గద్దర్, జహీరుద్దీన్ అలీ ఖాన్ మరణం సమాజానికి తీరనిలోటు అని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్టలో JM అంజయ్య విగ్రహం ముందు గద్దర్,జహీరుద్దీన్ చిత్రపటానికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. వీరి ఇరువురు తుది శ్వాస వరకు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తమ మాట పాట ద్వారా పాలకులను నిలదీస్తూ అట్టడుగు వర్గాల ప్రయోజనాల కోసం ఉద్యమించారన్నారు. అదేవిధంగా సమాజంలోని అసమానతలు వివక్ష,హింస దోపిడీ వ్యతిరేకంగా తన ఆట మాట పాటలు ద్వారా నిత్యం ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా ఉద్యమాల వైపు కదిలించే వారన్నారు.తెలంగాణ ఏర్పాటులో వీరి పాత్ర ఎనలేనిదని కొనియాడారు.వారి ఆలోచనలు ముందుకు తీసుకపోవడమే అసలైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అడ్డగుట్ట కార్యదర్శి పాకాల యాదగిరి, రంజిత్ సింగ్,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గౌరీ నాగరాజు, ఖాజామియా, శంకర్, కాసిం, బాలరాజు, రామస్వామి, కొండయ్య, నరసింహ, అంబేద్కర్, వెంకటేష్, ఎల్లయ్య, అంజయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు.

ఎల్బీనగర్ ,సమ సమాజం: బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ నందు పలు కాలనీలలో దాదాపుగా 3,96,80,000 పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు ప్రారంభించడానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యుల.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.దానిలో భాగంగా దాదాపు 2 కోట్ల రూపాయల నిధులతో కృష్ణా వాటర్ పైప్ లైన్లు మరియు,1 కోటి 96 లక్షల 80 వేల రూపాయలతో సీ.సీ.రోడ్లు,కమ్యూనిటీ హాలు,పార్క్ కాంపౌండ్ వాల్,చైన్ లింక్ ఫెన్సింగ్ తదితర అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు.బృందావన్ మిడోస్ కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన,జక్కిడి నగర్ కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన,శ్రీ గాయత్రి నగర్ కాలనీలో కృష్ణా వాటర్ పైప్ లైన్ శంకుస్థాపన,గాయత్రి నగర్ ఫేస్ 4 కాలనీలో కృష్ణా వాటర్ పైపు లైన్ శంకుస్థాపన,మారుతినగర్ కాలనీలో సీ.సీ.రోడ్డు శంకుస్థాపన,ఆఫీసర్స్ కాలనీలో 13.60 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పార్క్ కాంపౌండ్ వాల్ ప్రారంభోత్సవం మరియు కృష్ణా వాటర్ పైప్ లైన్ శంకుస్థాపన,57.50 లక్షల నిధులతో సాహెబ్ నగర్ క్రాంతి యువజన సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన,54 లక్షల రూపాయల నిధులతో స్నేహమయి నగర్ నందు నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన,28.70 లక్షల నిధులతో ఎస్కేడి నగర్ కమ్యూనిటీ హాలు గ్రౌండ్ చుట్టు చైన్ లింకు ఫెన్సింగ్ మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన,17 లక్షల రూపాయల నిధులతో ఎస్కేడి నగర్ కమ్యూనిటీ హాల్ వెనక రోడ్డులో నూతన సీ.సీ.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన,26 లక్షల నిధులతో శ్రీరాం నగర్ కాలనీలో నూతన సీ.సీ.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ



పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగింది.చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి.దశలవారిగా వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి మంచినీటి సౌకర్యం కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ముందుగా త్రాగునీరు,( డ్రైనేజీ,రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఇవన్నీ పూర్తి చేశాక మిగిలిన పనులు చేయడం జరుగుతుందని అన్నారు.118 జీ.ఓ.ద్వారా ఎంతో మంది ప్రజలకు ఉపశమనం కలిగింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,కుంట్లూరు వెంకటేష్ గౌడ్,నర్సింగ్ రావు, అనిల్ చౌదరి,సామ బుచ్చిరెడ్డి,కొంగర మహేష్, సుమన్ గౌడ్,రమేష్ నాయుడు,కాజా శ్రీనివాస్, రాఘవేందర్ రావు, సతీష్ చౌదరి,పొగుల రాంబాబు దయాకర్ ముదిరాజ్,గోవర్ధన్ చౌదరి రాజు యాదవ్, నిర్మలా దేవి,సక్కుబాయి మేరీ వరలక్ష్మి శాంతి,కొత్త భాస్కర్ గౌడ్,ఎస్కేడి నగర్ కాలనీ కన్వీనర్ పుల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం చైర్మన్ సోమి రెడ్డి, శ్రీరామనగర్ కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ ,రాంబాబు గౌడ్ గాయత్రి నగర్ ఫేస్ 4 కాలనీ అధ్యక్షులు మనోజ్, చందు నాయక్,స్నేహమయి నగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు బృందావన్ కాలనీ అధ్యక్షులు శివశంకర్ జక్కిడి నగర్ కాలనీ అధ్యక్షులు యాది రెడ్డి అనంతవేణి నగర్ అధ్యక్షులు తిరుమలేష్,బి.ఎన్.రెడ్డి. నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,యువజన నాయకులు రాంబాబు,ప్రకాశ్ గౌడ్ గడలశేఖం ,శ్రీనివాస్,మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్,ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ మరియు పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు,పలు విభాగాల నాయకులు అనుబంధ సంస్థల నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సై లచ్చిరెడ్డికి ఘన సన్మానం



నాంపల్లి,సమ సమాజం:మండల కేంద్రానికి నూతన ఎస్సైగా ఇటీవలే పదవి బాధ్యతలు చేపట్టిన స్థానిక ఎస్సై లచ్చిరెడ్డిని బుధవారం స్థానిక పోలిస్ స్టేషన్ లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,గాంధీజీ స్కూల్ డైరెక్టర్ కర్నాటి నాగరాజు ఎస్సైని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం బొకే అందజేసి శాలువాతో సత్కరించారు.

## కుంభం అనిల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినం జరుపుకున్న మారగోని సురేష్ గౌడ్





సమ సమాజం: యాదాద్రి: వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ మారగోని సురేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మారగోని సురేష్ గారితో పాటు మారగోని సతీష్, ఎండీ జహీర్, ఎండీ ఖాజా, వేముల వలీబాష, మహేష్, లక్ష్మణ్, బబ్లు, వెంకటేష్, శ్రీకాంత్ లు కాంగ్రెస్ పార్టీని వీడి,బిఆర్ఎస్ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు...

## అమ్మా ఇండ్ల కయిదాలు ఏడ తీసుకుంటారు..

చందుర్తి ఆగస్టు 9 :పృథ్వి ప్రతినిధి: ఈ ఫొటోలో చూస్తున్న కొత్త పేట గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మి అనే విక లాంగురాలు అమ్మ ఇక్కడ ఇండ్ల కోసం కయిదాలు తీసుకుంటారాటా ఎక్కడమ్మ అని ఓ వికలాంగు రాలు ఆఫీస్ ను వెతుక్కుంటూ వస్తుండగా అక్కడనే ఉన్న మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అస్టెంట్ రామా వికలాంగు రాలి కి కుర్చీ వేసి కూర్చోమని దరకాస్తూ ను తీసుకుంది .దింతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు అధికారిని అభినందించారు.

## కాంగ్రేస్ యువజన ఆవిర్భావ దినోత్సవం

చందుర్తి : పృథ్వీ ప్రతినిధి : కాంగ్రే స్ యువజన ఆవిర్భావం దినోత్సవాన్ని మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ నాయకులు సంత పురి బాలు నిర్వహించారు. తదనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దారం రామ చంద్రం,అజయ్ పుదూరి జీవన్ రెడ్డి ఉన్నారు.

## బిసి బందు బీఆరెస్ కు విందు

**ఎంపిటిసి గణేష్**

చందుర్తి ,సమ సమాజం: బీసీ బందు బీఆరెస్ నాయకులకు విందు అని జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలం లో 420 మంది దరకాస్తూ చేసుకోగా 196 మంది లబ్దిదారుల ను ఎంపిక చేయగా మొదటి విడితగా 137 మంది లబ్దిదారుల ను ఎంపిక చేశారు.ఇట్టి ఎంపిక లో అధికార పార్టీ కార్యకర్తల ను ఎంపిక చేశారని వాపోయాడు.మరో వైపు గా లబ్దిదారుల నుండి కొందరు నాయకులకు చేతి వాటం జరిగి నట్లుగా ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి.బుద్ధి చెప్పాలని అన్నారు.అదేవిదంగా విడతల వారిగా దరకాస్తూ చేసుకున్నా వారికి బిసి బందు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా మొహమ్మద్ తన్వీర్ జన్మదిన వేడుకలు



సమ సమాజం, జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ ఎన్'కన్వెన్షన్ ఫంక్షణాల్లో నిర్వహించిన రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థల టిఎస్ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. నియోజకవర్గంలోని న్యాల్ కల్,ఝరాసంగం, కోహిర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాలతో పాటు పట్టణాల నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజాప్రతినిధులు ముఖ్య శ్రేణులు, ర్యాలీ నిర్వహించి పూల మాలలు వేసి, శాలువలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. సభవేదిక ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ కుతుబొద్దిన్ ,మహమ్మద్ రఫీయొద్దీన్, మొగుడంపల్లి డిప్యూటీ సర్పంచ్ పషియోద్దీన్, బి జి సందీప్, అభిమానులు, మిత్ర

# అగంతకుల ఆచూకీ తెలిపిన వారికి పారితోషికం

**మల్యాల ఎస్సై తీగల అశోక్**

**జగిత్యాల, సమ సమాజం:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఎక్స్ రోడ్ నుండి బుధవారం నడుచుకుంటూ వస్తున్న లంబాడిపల్లి గ్రామానికి చెందిన పొన్నం రాజవ్వ అనే మహిళను బ్లూ కలర్ యాక్టివాపై ఇద్దరు దుండగులు వెంబడించారు. అనంతరం రాజవ్వ మెడలో గల పుస్తెల తాడును లాక్కొని దొండగులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని, సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించి దుండగుల ఫోటోలను విడుదల చేశారు. అగంతకులను గుర్తుపట్టి ఆచూకీ తెలిసిన వారు సమాచారాన్ని వెంటనే మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్సై ఫోన్ నెం.87126 56830 కు లేదా సీఐ ఫోన్ నెం.87126 56818 కు సమాచారం అందజేయాలని మల్యాల పోలీసులు కోరారు. వివరాలు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు. అంతేకాకుండా సమాచారం అందజేసి వారికి పోలీసు శాఖ తరపున పారితోషికం కూడా అదజేస్తామని మల్యాల ఎస్సై తీగల అశోక్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ టెండర్లకు 15 రోజులు అదే నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మికి రెండు రోజులు లేని గడువు

**ఆలేరు సమ సమాజం::** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ టెండర్లకు 15 రోజులు అదే నిరుపేద కుటుంబాలకు రెండు రోజులు గడువు లేవు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గారు విమర్శించారు రాష్ట్రంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు అల్లాడి పోతున్నారు అని ఆయన అన్నారు ప్రభుత్వ పథకాలు రెండు రోజులే గడువు పెట్టడం వల్ల చాలా బాధాకరమైన విషయం కెసిఆర్ గారు ఎన్నికల ముందు గెలిచిన నిరుపేదలకు గృహ గృహ పథకాలు ఇస్తానని ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి గృహలక్ష్మిని పథకం పెట్టి పేద ప్రజలకు ఇబ్బంది పెడుతున్నాడని ఆయన అన్నారు చాలా బాధాకరమైన విషయం జనవరి మాసంలో పెట్టే పథకము అసెంబ్లీ సమావేశాల ముందు పెట్టడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన విలేకరుల సమావేశంలో అన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలం వెంకటస్వామి ఆలేర్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జాజ్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రాజేంద్రనగర్ రేషన్ డీలర్లు పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్ర నగర్ సమ సమాజం:** దేశంలో కేసీఆర్ లాంటి మంచి మనసున్న ముఖ్యమంత్రి ఎక్కడ లేడు రేషన్ డీలర్లు రాజేంద్రనగర్ సర్కిల్ రాజేంద్రనగర్ సర్కిల్ నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన రాజేంద్ రాజేంద్రనగర్ రేషన్ డీలర్లు డీలర్లు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని కమిషన్ మన రాష్ట్రంలో రేషన్ డీలర్ల సంక్షేమం కోసం 70 పైసల నుండి 1.40 పైసల్ పెంచడం ప్రమాద బీమా కింద మరణిస్తే 5 లక్షల భీమా ఆరోగ్య భీమా కింద 5 లక్షలు డీలర్లు మరణిస్తే 10 వేలు ఇలాంటి డీలర్ల సమస్యలు పరిష్కరించిన శ్రీ కేసీఆర్ కి స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలుపుతూ వారి పాలనలో మరెన్నో విజయాలు సాధించాలని పాలాభిషేకం చేయడం జరిగింది ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి పాల్గొన్న సర్కిల్ రేషన్ డీలర్ల అధ్యక్షులు జావీద్ ప్రధాన కార్యదర్శి ఓం శివ , కోశాధికారి జహీర్ ఉద్దీన్ , సలహాదారులు శేఖర్ ,శ్రీనివాస్ రెడ్డి ,రమేష్ రెడ్డి ,అదిరాల నర్సింహా ,జైపాల్ రెడ్డి ,కృష్ణ ,రాజు ,తలారి శ్రీరాములు ,ఉమర్ సిద్ధిక్ చంద్రమౌళి ,రామకృష్ణ , కాళిదాస్ ఇబ్రహీం ,సజ్జాద్ , నాయకులు రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మా రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్ ,మహిళా విభాగం అధ్యక్షురాలు యాదమ్మ యాదవ్ ,చంద్రకళ ,వసంత ,రగడంపల్లి శ్రవణ్ కుమార్ సీనియర్ అనుముల జాన్ పాల్ ,రాధే శ్యాం ,శ్రీవర్ధన్ రెడ్డి ,రఘు ముదిరాజ్ ,పచ్చ శ్రీనివాస్ ,దేవదాస్ ,కాటి దేవేందర్ ,శివ గౌడ్ ,విశాల్ ,ప్రశాంత్ ,కమల్ దదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మద్దిరాల.సమ సమాజం:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు పేదింటి ఆడపడుచులకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ అన్నారు.స్థానిక మండల రెవెన్యూ అధికారి ఆఫీస్ ఆవరణంలో ఈరోజు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గాదరి కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనని సంక్షేమ పథకాలు పెట్టి తెలంగాణను బంగారు తెలంగాణగా వైపుగాప్రయాణింప చేస్తున్నటువంటి, మన ముఖ్యమంత్రి మనం రుణపడి ఉన్నామని, భవిష్యత్తులోఅవకాశం వచ్చినప్పుడు మనమంతా ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో %వీ=ూ, వీూణూ%, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర, జెడ్ పి టి సి కన్న సురాంబా, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచులు. ఇంతియాజ్ ఖాతున్, దామర్ల వెంకన్న ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# పెగడపల్లి మండలం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం

**మంత్రి కొప్పుల ఈశ్వర్**





**జగిత్యాల, సమ సమాజం:** ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం భారీ అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం శంకుస్థాపన చేశారు. జగిత్యాలజిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపెల్లి మండలం, నామాపూర్, మ్యాకవెంకయ్య పల్లె, రాజారాంపల్లి, కీచులాట పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల 40 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను, ప్రారంభించి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శంకుస్థాపన చేశారు.పెగడపల్లి మండలం లోని నామాపూర్ గ్రామంలో 5 లక్షలతో ఎస్ ఆర్ ఎస్పీ కనాల్ పై రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణం,మ్యాకవెంకయ్య పల్లె గ్రామంలో 33 లక్షలతో, గ్రామ పంచాయతీ భవనం, సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ, వైకుంఠదామం ప్రారంభించిన మంత్రి,రాజాంపల్లె గ్రామంలో 1 కోటి రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, సిసి రోడ్లు, బీటి రోడ్లు, రెడ్డి కుల సంఘ భవనం, యాదవ సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా,కీచులాటపల్లి గ్రామంలో 1 కోటి రూపాయల తో బీటి రోడ్లు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఆలోచన చేసినా ఏ కార్యక్రమం తీసుకొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మెజారిటీ రైతాంగం కోసం సకలజనుల కోసం అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఈ విషయం అందరికీ తెలుసని అన్నారు. ఇది ఎంతో అనుభవంతో ప్రజల కష్టసుఖాలు తెలిసినటువంటి నాయకులకే ఇటువంటి కార్యక్రమాల అమలు చేయడం సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలన లో 65 ఏళ్లు ఎదురుచూసిన కరెంట్ రాలేదు కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 6 నెలల్లో కరెంట్ వచ్చింది రెండేళ్లకు 24 గంటలు వచ్చిందని అన్నారు. 24 గంటలు ఉచిత కరెంటు ఉచితంగా వచ్చే కరెంటు కావచ్చు అని అనుకుంటారు కానీ అలా కాదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సోదరులు పక్షాన ప్రతి సంవత్సరం 10 వేల కోట్ల రూపాయలు చెల్లించి రైతులకు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఒకటే మాట చెప్పారు రాష్ట్రంలో ఉన్నటువంటి కోటి ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ఆ సంకల్పంతో వారు చేసిన ప్రయత్నం ఫలించిందని అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎన్నిసార్లు ఎన్ని కార్యక్రమాల అమలు అవుతున్నాయి, అదేవిధంగా చదువుకు సంబంధించి రెసిడెన్షియల్ స్కూల్స్ కావచ్చు. అనేక వర్గాలకు పెన్షన్లు ఇచ్చే విషయం కావచ్చు ఇవన్నీ కూడా ఎక్కడా కూడా అటువంటి పథకాలు ఏ రాష్ట్రంలో లేవని మంత్రి ఈసందర్భంగా గుర్తు చేశారు.

# నాలుగు సంవత్సరాల తరువాత కుటుంబసభ్యుల చెంతకు చేరిన నాగేశ్వరరావు



**హైదరాబాద్,సమ సమాజం:** హైదరాబాద్,నెరడ్మేట్,భగత్ సింగ్ నగర్ కాలనీ కి చెందిన నాగేశ్వరరావు వయస్సు 41సం,,లు మతిస్థిమితం సరిగ్గా లేక 4సం,,ల క్రితం ఇంటినుంచి తప్పిపోయాడు.అప్పటి నుండి అతని కోసం కుటుంబసభ్యులు ఎంత వెతికిన ఫలితం లేదు.కరోనా లాక్డౌన్ సమయంలో నాగేశ్వరరావు చనిపోయాడని భావించామని అన్నారు.మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న నాగేశ్వరరావు గురించిన సమాచారంను సోషల్ మీడియా ద్వారా అతని అన్నయ్య బత్తిని శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు తెలుసుకొని నాదర్గుల్ మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరిని సంప్రదించారు.గట్టు గిరి మాట్లాడుతూ నాగేశ్వరరావు ను 2020 సం,,ఫిబ్రవరి నెలలో మాసిన బట్టలు,పెరిగిన జుట్టు,గడ్డంతో బడంగ్పేట్ ప్రాంతంలో తిరుగుతుండగా మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో గుర్తించి ఆశ్రయం కల్పించి పెరిగిన జుట్టు గడ్డాన్ని తొలగించి అన్నోరకాల వసతులు అందిస్తూ మానసిక వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. నాగేశ్వరరావు ను తమ వెంట తీసుకువెళ్ళడానికి వచ్చిన కుటుంబసభ్యులు వారి తల్లి బత్తిని రమాదేవి,బత్తిని శ్రీనివాస్ లకు ఆశ్రమ ఫౌండర్ గట్టు గిరి నాగేశ్వరరావు ను ఆదిబట్ల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి.కృష్ణయ్య సమక్షంలో అప్పగించారు. నాగేశ్వరరావు కుటుంబసభ్యులు ఆశ్రమ సేవా కార్యక్రమాలను కొనియాడారు. తమ కుటుంబసభ్యుని తమకు అప్పగించిన గిరికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవం





**ఆలేరు ,సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఇందిరా కాంగ్రెస్ భవన్ దగ్గర యూత్ కాంగ్రెస్ జెండాను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందారాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎగరవేయడం జరిగింది. ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జూకంటి సంపత్ ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. కళ్లకుంట్ల లోకేష్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బీ సా. కిరణ్ గౌడ్ మరియు ఎన్ఎస్ఐ నాయకులు శివకుమార్ శివ నాయక్ ఆలేరు నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ నూటకొండూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మ గాని ప్రభాకర్ తుర్కపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు యాదవ్ బొమ్మలరారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య కోటి నాయక్. కప్పుల వెంకటస్వామి ఆలేరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వేల నవీన్ బొంతల మధు గొల్లనకొండ గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్లంతుల అశోక్ టంగుటూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెపు నరేష్ యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి క్రాంతి వర్కింగ్ ప్రెసిడెంట్ బండి కుమార్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తేజ రాహుల్ కోలన్నపాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్ ఎన్ఎస్ఈ మండల ప్రెసిడెంట్ సుంకరి విక్రమ్ కొల్లూరు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మహమ్మద్ జియా లక్ మహమ్మద్ మస్తాన్ గుండ్లగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కిళ్ళ ప్రశాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మైనార్టీ జిల్లా కార్యదర్శి ఉదయ్ కార్తీక్ కంసాని సాయి కాటన్ చింటూ వరుస కళ్యాణ్ మంద మంద నరేష్ బరపటి నర్సింగ్ మామిండ్ల భరత్ తదితరులు సాయి కుమార్ రాజాపేట యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ సాయి గూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ గాని చంటి మైనార్టీ

# మేరీ మట్టి-మేరీ దేశ్

**మెదక్ ,సమ సమాజం:** మెదక్ జిల్లా చిలిపిచేడు మండలంలో మేరీ మట్టి-మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక సర్పంచ్ లక్ష్మీ దుర్గారెడ్డి,ఎంపీపీ వినోద దుర్గారెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదుర్గారెడ్డి మాట్లాడుతూ ఆజాద్ కి అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమంగా దేశ రక్షణలో దేశ సేవలో అసువులు బాసిన ఎందరో మహావీరుల త్యాగానికి నిదర్శనంగా ఆగస్టు 9 బుధవారంన ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరించాల్సిందిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చినందున కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ జెండాను ఆవిష్కరించినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినోద దుర్గారెడ్డి, ఉప సర్పంచ్ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వార్డ్ మెంబర్ రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

**కాల్వశ్రీరాంపూర్ ఆగస్టు 9 :పృథ్వి ప్రతినిధి** మండల కేంద్రం లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో కాల్వశ్రీరాంపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లే బొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. దశాబ్దాల కాలంగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతీ కార్యకర్త, నాయకుడు ఒక్కో సైనికుడిలా పని చేయలన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ను అధికారంలోకి తెచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ వాళ్ళు మాయ మాటలతో బీఆర్ఎస్ లో చిచ్చు పెట్టేందుకు ఎత్తులు వేస్తున్నారు. వారి ఎత్తులను చిత్తు చేసి మూడవ సారీ ముఖ్యమంత్రి గా కేసిఆర్ ని గెలిపించుకునేందుకు ప్రతీ ఒక్కరూ ముందుండి నడిపియ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మండల పార్టీ అధ్యక్షుడు,వైస్ ఎంపీపీ, పిఎసిఎస్ ఏఎంసి ఛైర్మెన్ లు,డైరెక్టర్ లు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్, జిల్లా డైరెక్టర్ లు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ లు, గ్రామ అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత వారోత్సవాలు చేనేత జోలి శాఖ

**ఆలేరు ,సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం ఆలేర్ పట్టణ కేంద్రంలోని వైయస్సార్ గార్డెన్స్ లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆలేరు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రకటించిన చేనేత మగ్గం పథకం చేనేత మిత్ర పథకం ద్వారా నెలకు 3000 రూపాయలు 59 నుండి 70 సంవత్సరాల వరకు ప్రతి చేనేత కార్మికునికి బీమా టెస్కో ఎక్స్గ్రేషియా 25వేల రూపాయలు పెంపు వంటి పథకాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కే విద్యాసాగర్ ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పర్ శంకరయ్య ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్. మీరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఫోర్ రెడ్డి శ్రీనివాస్. ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్. ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ నేత. ఆలేరు మాజీ సర్పంచ్ చేనేత . కార్మిక సంఘం నాయకులు. చింతకింది మురళి తదితరులు మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ టిఆర్ఎస్ నాయకులు పట్టణ. బింగి రవి యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడే బాలస్వామి చేనేత జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చింతకింది వెంకటేశం. వివిధ మండలాల గ్రామాల ఆలేరు పట్టణ చేనేత కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు

Edited, Printed, Published & owned by GOSUKONDA PRUDHVIRAJU, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at Panidhar PUBLICATIONS, H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: GOSUKONDA PRUDHVIRAJU,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in